**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27-04-2017.**

## ఇద్దరు బ్లేడ్ బ్యాచ్ నిందితులు అరెస్టు.

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలు మరియు దారిదోపిడిలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.27.04.2017న రాత్రి సమయంలో కాళేశ్వరరావు మార్కెట్, లోబ్రిడ్జ్ సమీపంలో అనుమానంగా తిరుగుతున్న ఇద్దరు యువకులను అదుపులోనికి తీసుకుని విచారించగా వారు జల్సాలకు అలవాటుపడి వారి జల్సాలకోసం ఖాళీ ప్రదేశాలలో ఒంటరిగా వెళుతున్న వ్యక్తులను వారి వద్ద ఉన్న చాకు లేదా బ్లేడ్‌లను ఉపయోగించి వారిని గాయపరిచి వారి వద్ద ఉన్న నగదును తీసుకుని పారిపోయి జల్సాలు చేస్తునట్లు తెలిసింది. వెంటనే వారిని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే..... నిందితులు పాత రాజరాజేశ్వరీపేటకు చెందిన మొఘల్‌నయ్యూమ్(25) మరియు వై.యస్.ఆర్ కాలనీకి చెందిన పిల్లాబాస్కర్ (24) వీరు ఇద్దరు గత కొంతకాలంగా కాళేశ్వరరావు మర్కెట్ సమీపంలో పండ్లవ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో వీరు స్నేహితులుగా ఏర్పడి రోజు పండ్లు అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. వీరి జల్సాలకు వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో ఏ విధంగానైనా డబ్బులు సంపాధించి జల్సాలు చేయాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా ఒంటరిగా వెళుతున్న వక్తులపై దాడి చేసి వారివద్ద ఉన్న డబ్బులను లాక్కోని జల్సాలు చేయాలనుకున్నారు.

ఈక్రమంలోనే ది.09.04.2017న రాత్రి సమయంలో వినాయకుని గుడి నుండి మంగళగిరివైపు ఒంటరిగా వెళుతున్న యువకుడిని అడ్డగించి అతన్ని మాకు మందుకావాలి ఇప్పించు లేదా నిన్ను కత్తితో పోడిచి చంపేస్తాం అని బెదిరించారు. ఈ క్రమంలో పిల్లా బాస్కర్ సదరు వ్యక్తిని గట్టిగా పట్టుకున్న సమయంలో నయ్యూమ్ కత్తితో బెదిరించి జేబులో ఉన్న నగదును లాక్కోవడానికి ప్రయత్నించాడు. సదరు వ్యక్తి ప్రతిఘటించడం చేస్తున్నాడని నయ్యూమ్ తన వద్ద ఉన్న చాకుతో ఆ వ్యక్తి వీపుపై కోత కోసి జేబులో ఉన్న నగదును తీసుకున్నాడు. వెంటనే పిల్లా బాస్కర్ నీకు ఇంకా బెదిరించడం, కోయ్యడం రావడంలేదురా చూడు ఇలాగ కోయ్యాలి అంటూ మళ్ళి నయ్యూమ్ వద్ద ఉన్న చాకును తీసుకుని గట్టిగా వీపుపై కోశాడు. ఈ సమయంలో అటుగా ఏవరో వస్తున్నారని గమనించి అక్కడ నుండి పారిపోయారు. తరువాత వారు కొంత దూరం వెళ్ళిన తరువాత వచ్చిన డబ్బులను చెరిసగం పంచుకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేశారు.

ఈ క్రమంలో ది26.04.2017న అర్ధరాత్రి సమయంలో వీరు ఇద్దరు మళ్ళి పైన తెలిపిన విధంగా నేరం చేద్దామనే ఉద్ధేశంతో కాళేశ్వరరావు మార్కెట్, లోబ్రిడ్జ్ వద్దకు వచ్చి అనుమానంగా తిరుగుతున్న ఇద్దర్ని సి.సి.యస్ పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్టు చేయడం జరిగింది.

---xx---